# సంస్కారం

## రేగులపాటి కిషన్‌రావు

అది ఒక ఊరు. ఆ ఊరు పక్కన వాగు వున్నా... అందులో నీరు పారదు. ఆ ప్రాంతములో వర్షాలు కూడా అంతంతమాత్రమే. అందుకే అయిదారు చెరువులు ఆ ఊరు దక్షిణ, పడమర దిశలలో ఉన్నా అవి నిండవు. ఆ ఊళ్ళో అందరూ వ్యవసాయదారులకు లాగే బాలరత్నంకు కూడా సమస్యలున్నాయి. నీటికొరత ఒక సమస్య. వ్యవసాయ పెట్టుబడులసమస్య. అయిదెకరాల భూమి ఉన్నదన్నమాటే కాని అందులో సాగయ్యే భూమి ఎకరం, ఎకరంన్నర కంటే ఎక్కువ ఉండదు.

బాలరత్నం భార్య వరలక్ష్మి. మంచి గృహిణి. ఇంటి పనులు, వంట పనులు తప్ప వేరే ఏ పనులు చేయడం తెలియనిది. ఆమెకు ఏదో జబ్బు. కరీంనగర్‌లో ఓ పెద్ద డాక్టర్ రకరకాల పరీక్షలు చేసి క్యాన్సర్ అని, హైదరాబాద్ అపోలో హాస్పిటల్‌కు తీసుకు వెళ్ళమని సలహా ఇచ్చాడు.

బాలరత్నం జగ్గయ్య సేటు దగ్గర భూమి కుదువపెట్టి అప్పు చేసి, డాక్టర్ సలహా ననుసరించి చికిత్స చేయించాడు. లక్షన్నర ఖర్చయినందుకు అదనంగా ఒక సంవత్సరకాలం ఆమె బ్రతక గలిగింది.

ఒకనాడు తెల్లవారేసరికి కట్టెలా బిగుసుకు పోయింది.

వరలక్ష్మి అంత్యక్రియలకోసం బాలరత్నం మళ్ళీ జగ్గయ్య వద్దకు వచ్చి డబ్బు అడిగాడు. ఇప్పటికే నా దగ్గర బాగా అప్పు చేశావు. ఇక ఇవ్వలేను అని చెప్పేశాడతడు. బాలరత్నం అతని కాళ్ళుపట్టుకొని "ఎలాగైనా నీ అప్పు తీరుస్తాను. ఇప్పుడు ఈ అవసరాన్ని గట్టెక్కించు" అన్నాడు.

**దారిద్ర్యం ఎక్కడ ఉంటుందో అక్కడే కదా**
**కోపాలు, తాపాలు, జగడాలు**
**దెబ్బలాటలు, ఉద్యమాలు**

ఇల్లు తాకట్టుపెడితే డబ్బిస్తానన్నాడు జగ్గయ్య. బాల రత్నం చేసేదిలేక తాకట్టుపెట్టడానికి ఒప్పుకున్నాడు. మధ్యవర్తి మదన్ తాకట్టుపత్రం రాసి బాల రత్నం సంతకం తీసుకున్నాడు. బాలరత్నం తన చేతులతో ఆ తాకట్టు పత్రాన్ని జగ్గయ్య చేతిలోపెట్టి డబ్బు తెచ్చుకున్నాడు.

వరలక్ష్మి పార్థివశరీరం కాలి బూదిడయింది. బాల రత్నం భార్యలేని భర్త అయ్యాడు. జలజ తల్లిలేని కూతురయింది. ఆ పిల్లకు కొంచెం కొంచెం వంట చేయడం తెలుసు. ఆమె తల్లికంటే తండ్రికంటే తెలివయినది. చురుకయినది. ఆమె చదువుతున్నది ఏడవ తరగతి, ఆ ఊళ్ళో ఉన్నది పదవ తరగతి.

ఆ ఊరు జనాభా ఏడు వేలలోపు, ఊళ్ళో బ్యాంకు ఉంది. మేన్ రోడ్ నుండి ఊరి వరకు తారు రోడ్డు వుంది. ఊరు ఉత్తర చివరన పశువైద్య శాల, పోస్టాఫీసులున్నాయి. వాటర్ ట్యాంకు ఊరు దక్షిణ దిశలో మానేరు వాగుకు కిలోమీటర్ దూరంలో ఉంది.

దళితులు, మంగలి, చాకలి, కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, మేర, మేదర, నకాశి, సన్యాసి, తెనుగు, రెడ్డి, వెలమ, యాదవ, బెస్త కులాల వాళ్ళు నివసించే గ్రామమది. అందరూ వ్యవసాయం మీద ఆధారపడి బ్రతికే వాళ్ళే.

వాగుపారకపోయినా చెరువులు నిండకపోయినా, బావులలో నీరు ఊరక పోయినా రైతులతో పాటుగా అందరూ బాధ పడేవాళ్ళే. బ్రతుకుదెరువుకోసం ఊరు వదిలేసి పోయేవాళ్ళే.

ఆ ఊళ్ళో కులవృత్తులు కూలిపోవడం, ఆ ఊరికి కరెంటు వచ్చిన పది సంవత్సరాల తర్వాత నుండి ప్రారంభమయింది.

ఆ ఊళ్ళోకి బీడీ కంపెనీ వచ్చాక కులవృత్తితో బ్రతకలేనివాళ్ళు, బీడీలు చేస్తే ఆరోగ్యం చెడుతుందని తెలిసినా బీడీలు చేయడం నేర్చుకొని, బీడీ కంపెనీకి లక్షల రూపాయలు లాభాలు చేకూర్చుతూ బట్టపొట్టకు బతుకుతున్నారు.

దారిద్ర్యం ఎక్కడ ఉంటుందో అక్కడే కదా కోపాలు, తాపాలు, జగడాలు, దెబ్బలాటలు, ఉద్యమాలు. ఆ ఊళ్ళో నుండి కొందరు మస్కట్, దుబాయి, సాదీ, బెహ్రైన్, కువైట్ దేశాలకు, లక్షలు ఖర్చుచేసి బ్రతకడంకోసం భార్యాపిల్లలను, కొంప గోడు వదిలేసి వెళ్ళిపోయారు. కొందరు ఊరు వదిలేసి అడవిబాట పట్టారు. ఒకరిద్దరు దొంగతనాలు చేసి పట్టుబడి జైలు పాలయ్యారు.

కొందరు ఆడవాళ్ళు భర్తలు పరాయిదేశాలకు పోగా, పిల్లలను పై చదువులు చదివించుకోవడానికి, నగరాలకు వెళ్ళిపోయారు. ఎందరెందరో కులవృత్తులు కోల్పోయారు. వేరేవృత్తులు చేసే నైపుణ్యం లేని వాళ్ళు కూలీలుగా మిగిలిపోయారు. అయిదుగురు ధనవంతులు ట్రాక్టర్లు కొని తెచ్చి భూమి దున్నడం, పండిన పంటలు రవాణా చేయడం, సరుకుల రవాణా చేస్తూ డబ్బులు గడిస్తూ మరింత ధనవంతులయ్యారు. వాళ్ళలో ముగ్గురు డ్రైవర్లను కుదుర్చుకొని అదనపు లాభాలు గడిస్తున్నారు. ఇద్దరు ధనికులు హార్వెస్టర్లు తెచ్చి

## గరీబోడు అంతే...

గెంజికి గతిలేనమ్మ
సీరకు గెంజిపెట్టాలన్నదంట.
మేడిపట్టడం రాని మారాజుకు
ఏడజూసినా మాగాణులే.
సినబ్బా! యీలెక్కేందిరా?
కాలుకిందబెట్టి నడవనోళ్ళు
సలవగదుల్లో కూకోని సట్టాలు చేసేవోళ్ళు
టేబీలుపైన పొడుగ్గా మాట్లాడేవోళ్ళు
సెమటసుక్క ఎరగని సిరిమంతులు
ఇసక నేలలో జలయింకిపోతున్నట్టు
మనుసుల్లో యిలవలు ఇగిరిపోతుండాయని
యీ దినాటకంలో సోపుదారుల మాదిర్తో
సెవులు పాయ్యేటట్టు వూదరగొడతావుండారు
అబ్బోడా! యిలవలంటే వులవలా?
సవిటి బూముల్లో భవనాలు నిలుసునా?
మునగ కట్టెలతో మంచె నిలిచేనా?
అత్తిసెట్ల పూలు కళ్ళ కగుపించేనా?
గడిసిన కాలం తిరిగొచ్చునా?
బిడ్డా! కాలానికి కాళ్ళే బలం వుంటాది.
రాజ్జాలకు రాజ్జాలు సెక్రాలు తిప్పిన సెక్రవర్తుల
ఎండిన బోదలా మండిపోయార్రా
అయినా
కొండ్ర దున్నే ఆ గరీబోడు
గరికపోసలా బతుకుతూనే వున్నాడు.
వోడి సెమట వోడికి వూపిరి.
ఈరోజు
ఇదిగో! ఇది నీ బూమి, నీకే సొంతం
జాలితో కలెకటేరు మారాజు రాసిచ్చినా
మడక కట్టే ధైర్నం వుండాదా నీకు.
పండిన నాలుగ్గింజెలు ఇంటికి తెచ్చుకునే
తెగవా సత్తవా వుండాదిరా నీకు.
ఎందుకు బిడ్డా! మనేద.
నేతి బీరకాయలు నీ బిడ్డల బువ్వలో
నెయ్యి పోయగలవా?
ఓట్లు దండుకునే మాటలకు
మామిడికాయలు రాలవు.
సందు దొరికితే దోచుక తినడం
యీమట్టికి పాతవిద్దె.
నీరెక్కల కష్టిమే నీకు రక్ష.
యీ రాజ్జంలో నువ్వు వొక ఓటువి అంతే.

మునిసుందరం

## చరితార్థం...!!

ఎక్కడ పుట్టినా
మరెక్కడో పెరిగినా...!
ఈ చరమాంక జీవితం
మరో మజిలీకి శ్రీకారం...!!
ఇన్నాళ్ళూ గడిపిన జీవితం
విహరించిన విస్తృత ప్రాంతాలు...
అనుభవాలు, సందర్భాలు... అన్నీ
మధురానుభూతులే... అవి
చిరకాలం మనకు చిరస్మరణీయాలే...!!
అంత మాత్రాన మారిన చిరునామాలో...
ఎన్నో, ఇంకెన్నెన్నో తీపి జ్ఞాపకాలు...!
సమస్యల వలయంలో చిక్కుకున్నా...
పరిష్కార మార్గాలు కనుచూపు మేరలో,
ఆవిష్కృతమైనా అంగీకరించక తప్పదు...!
జీవితమంటేనే ఎత్తు, పల్లాలు, ముళ్ళకంపలు...
ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నా...
అథమ స్థానానికి దిగజారాలన్నా... అవి
మన సమర్థతకు, అసమర్థతలకు గీటు రాళ్ళు....!
అయినా జీవితమంటే విరక్తి భావంతో...
విసుగు చెందే కొందరి మనోభావాలు... అవి
కేవలం వారి స్వయంకృతాపరాధాలు...!
ధైర్యాన్ని, అధైర్యంతో ముడిపెట్టకు...
నిబ్బరంతో నమ్మిన సిద్ధాంతాల్ని సాధించు!!
అంబరాన విహరించే స్వేచ్ఛా విహంగాలు...
మనకన్నా అవి ఎన్నో రెట్లు మెరుగు...!
చీకు, చింత, లేని ప్రశాంత వాతావరణంలో...
లభించిన అవకాశాన్ని జారవిడుచుకోకు...!
అనుభవించిన జీవిత మాధుర్యాన్ని మరువకు.
అధిగమించాల్సిన గమ్యాన్ని కృషితో సాధించు...
అప్పుడే నీ జీవిత చరమాంకం 'చరితార్థం'...!!

తంగెళ్ళ పాండురంగశర్మ

కోతల సీజన్‌లో ఆ ఊళ్ళోనే కాకుండా చుట్టుపక్కల అనేక గ్రామాలలో పనులు కల్పించుకొని డబ్బు గడిస్తూ అంతస్థులు పెంచుకున్నారు. వాళ్ళు రాజకీయరంగంలో ఎదగడానికి ప్రయత్నిస్తున్నారు.

వ్యవసాయ రంగంలో యంత్రాలు ప్రవేశించడంతో వృత్తులు రూపాంతరం చెందాయి. ఆ ఊళ్ళో కూడా హేర్ కటింగ్ సెలూన్లు, లాండ్రీ షాపులు, టైలర్ షాపులు, కిరాణ, జనరల్ స్టోర్లు, బ్రాంది షాపులు వర్కుషాపులు, చికెన్ సెంటర్లు, కోళ్ళఫారాలు, ఇంకా ఇతర షాపులు వెలిసాయి.

వెంకటకృష్ణ కాంప్రెషర్ మిషన్ తెచ్చి బిజీబిజీగా తిరుగుతూ ఆర్డర్లు తెచ్చుకొని క్రమక్రమంగా ధనవంతుల జాబితాలోకి వెళ్ళిపోతున్నాడు. బోరు బావులు వందల అడుగుల లోతున ఉన్న నీరును వ్యవసాయ రంగానికి నిత్యావసరాలకు అందిస్తున్నాయి.

బాలరత్నం వ్యవసాయ బావి పూర్తిగా ఎండిపోయింది. ఆ బావిని వాళ్ళ తండ్రి అరవై సంవత్సరాల క్రితం తవ్వించింది. అదే బావిని కరెంటు మోటారు వచ్చాక మరో పది గజాల లోతు తవ్వించాడు. ఇరవై రెండు గజాల లోతుగల బావి ఎండిపోవడంతో బాలరత్నం కళ్ళు చెరువులయ్యాయి.

దానికి తోడు భార్య క్యాన్సర్ వ్యాధితో మరణించడం, అప్పులు చేయడం, భూమి తాకట్టులో ఉండడం, బిడ్డ చదువుతోపాటు బీడీలు చేయడం, ఇంటి పనులు, వంట పనులు చేయ డం, అతడు కూలీ నాలీ చేసుకొని ఇంటికి రావడం, బిడ్డ పెట్టింది తిని బతుకుదెరువుకోసం వివిధ రకాలుగా ఆలోచిస్తూ, చాలా రాత్రి అయ్యాక నిదురలోకి జారు కునేవాడు. తెల్లవారగానే మళ్ళీ బాధలే. పనికోసం వెదకు లాటలే, జానెడు పొట్టకోసం ఎన్నెన్ని బాధలు. కూలి కోసం కోటి విద్యలు'' సామెత గుర్తు రాగానే అతడు కొత్త వృత్తులు ఏమైనా చేయగలనా అని ఆలోచిస్తాడు.

❖ ❖ ❖

ఓరోజు జగ్గయ్య సేటు బాలరత్నం ఇంటికి వచ్చాడు. అప్పుడు బాలరత్నం ఇంట్లోనే వున్నాడు. పనిదొరకని నాడు ఇంట్లోకాక ఇంకెక్కడుంటాడు?

''నీ భూమిని తాకట్టు నుండి విడిపించుకుంటావా, అమ్మేస్తావా? ఏదో ఒకటి చెయ్యి. నీకు బాకీ ఇచ్చి నిన్నటికి సంవత్సరమైంది. కాదుమొన్నటికి సంవత్సరమైంది. అసలు, వడ్డీ కలుపుకొని రెండు లక్షల పైమాటే. నువ్వు చెల్లించవలసి ఉంటుంది''.

# మళ్ళీ మళ్ళీ పుట్టేద్దాం...!!

ఆకాశం పిడికిట్లో సరికొత్త ఉదయం
అవని అవశేషాల్లో మానవ శరీరం...!
ప్రకృతి శోయగాల్లో సందిగ్ధావస్థం...!
అరచేతి గీతల్లో అదృష్ట పలాయనం...
ఎక్కడుంది? నూతనత్వం?
ఆశలోనా...? ఆశయంలోనా...?
ఎక్కడుంది మానవత్వం?
కీర్తిలోనా...? సంపాదనలోనా?
ప్రతి సంవత్సరం వచ్చేది నూతనత్వమయితే...!
ప్రతి పుట్టుక మానవత్వమవ్వాలి కదా?
కొత్త పాతల విషయానికొస్తే
సూర్యచంద్రులు పాతవే కదా...?
అవును కాదుల సంగతి తీస్తే
విజ్ఞానుల ఆలోచన ఎపుడూ కాదనే కదా...?
ఏముందని ఈ మనుషులమధ్య వాదన తప్ప
ఎంతున్నా మిగిలేది అసూయ తప్ప...!
ఎవరో నమిలి పారేసిన మాట 'హ్యాపీ న్యూ ఇయర్'
ఎవరివో నడిచిన పాదముద్రలపై మన అడుగులు..
ఎవరో రెచ్చగొడితేనే మన గొంతులు
వేరెవరో కావాలంటేనే మన ఉన్నామనే గుర్తులు!
గడ్డకట్టిన గుండెలతో జీవితాలు!
అనాలోచిత ఆలోచనలతో మానవరూపాలు!
కదిలిపోదాం రండి! గాలి ఎటువీస్తే అటువైపుకు
చేరిపోదాం... పదండి! పచ్చనోటు నీడకు
తప్పేముంది?
అంతరంగాన్ని అమ్మేద్దాం...!
కదులుతున్న బొమ్మల్లా బతికుందాం!
అమ్మ అనే జీవి ఉన్నంతవరకూ
మళ్ళీ మళ్ళీ పుట్టేద్దాం...!!

శైలజా మిత్ర

"సేటు... కాలమైతలేదు కద! బావిలో నీళ్ళెల్లుత లేవు, పంట పండుతలేదు. కూలీనాలీ చేసుకొని బట్ట పొట్టకు బతుకుతున్నాము. ఇంకో యాడాది ఆగుండ్రి"

"మరో యాడాదికి వడ్డీతో మూడు లక్షలవుతుంది. అప్పుడు మాత్రం నా అప్పు నీవెలా తీరుస్తావు. అది కాదు గాని ఏదో ధరకు నీ భూమిని అమ్మేసెయ్యి" అన్నాడు.

"భూమి అమ్మేస్తే మేమెట్ల బతుకుతము సేటు"

"నీ బతుకు సంగతి నాకెందుకు. నా అవసరం నాది... నా బ్రతుకు నాది. నాకు కావలసింది డబ్బు. నువ్వు ఇవ్వాల్సిన డబ్బు ఇచ్చేసెయ్యి"

"ఈ కరువు కాలంలో భూమెవరు కొంటరు సేటు"

"ఎవరు కొనకపోతే నేనే కొంట. నువ్వు ఎక్కువ ధర చెప్పితేనేను కూడా కొన. వాజీబు ధర చెప్పు"

"అయ్యా! నాకున్నది ఎనిమిది గుంటలు తక్కువ అయిదెకరాలు.... ఎకరాన లక్ష ఇరవై వేల చొప్పున ఇస్తా, మీరే తీసుకోండ్రి"

"బాలరత్నం!... పంటే పండని ఆ భూమికి అంత ధర పెట్టడానికి నేనేం తెలివి తక్కువ వాడినా! నువ్వే తెలివికలవాడిననుకుని అంత ధర చెప్పుతున్నవా..."

"మన ఊళ్ళో వ్యవసాయ భూముల ధర ఆ మాత్రం ఉన్నది కద! సేటు"

"వ్యవసాయ భూమికి ఉంటే ఉండవచ్చు. కాని నువ్వు నీళ్ళు లేక వ్యవసాయం చేయలేక అమ్మదలచుకున్న నీ భూమిని కొని నేను వ్యవసాయం ఎలా చేయాలో నువ్వే చెప్పు"

"ఎప్పుడూ అనావృష్టి ఉండదు కదా సేటు"

"ఎప్పుడూ వర్షాలు పడుతాయో నాకూ తెలియదు. నీకూ తెలియదు... ఎకరం ఎనభై చొప్పున కొంట. ఒకటి రెండు సంవత్సరాలు వర్షాలు పడక భూమి పడావు ఉంటే ఎంత నష్టం. వర్షాలు పడ్డాక భూమి సాగుచేయడానికి అదనంగా ఎంత ఎక్కువ ఖర్చవుతుందో నీకు నేను చెప్పనవసరం లేదు కదా!"

"సరే ఎనభై వేలకు ఎకరమే కొనండి. ఇచ్చేస్తాను. ఏంచేస్తాను అంతకంటే నాకు గత్యంతరం లేదు"

"ఆమాట నేను మాటవరుసకన్నాను. నీ భూమికి అంతధర నేను పెట్టలేను ఎకరం డెబ్బయి ఇస్తాను. అది కూడా నీ అవసరాలు గుర్తించిన జాలి గుండెతో అంటున్నాను. తర్వాత నీ ఇష్టం"

బాలరత్నం మనసు కలికలి అయింది. వస్తున్న దుఃఖాన్నిదిగమింగి "మీరన్న ధరకే తీసుకోండి"

భూమి రిజిస్ట్రేషన్ చేయించుకొని మిగతా డబ్బు

ఇచ్చాడు జగ్గయ్య సేటు. లక్షా ఇరవైవేల రూపాయలు బాలరత్నం చేతికి వచ్చాయి. ఇంటివెనుకనున్న ఖాళీ స్థలంలో షెడ్డువేసి కోళ్ళఫారం ప్రారంభించాడు. మొదటి రెండు సంవత్సరాలు లాభాలు రావడంవల్ల కుటుంబ పోషణ కష్టమనిపించలేదు. కూతురు తొమ్మిదవ తరగతి పూర్తిచేసింది. ఆమె వంట చేయడం బాగా నేర్చుకుంది.

❖ ❖ ❖

ఆ సంవత్సరం చుట్టుపక్కల గ్రామాలలో బర్డుఫ్లూతో కోళ్లు చనిపోతున్నాయని విని బాలరత్నం వణికి పోయాడు. తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకొంటూ అవసరమైన మందులు తెచ్చి వాడాడు. అయినా వ్యాధి ఉధృతివల్ల వందల సంఖ్యలో కోళ్ళు చనిపోయాయి.

మరుసటి సంవత్సరం కోళ్ళ దానా ధర పెరిగిపోవడం కోళ్ళు గుడ్లు పెట్టే దశలో గుడ్డు ధర బాగా పడిపోవ డంతో, తనకు కోళ్ళఫారం నిర్వహణ సాధ్యంకాదని నిశ్చ యించుకొని, తక్కువ ధరకే కోళ్ళను అమ్మేసి కొన్ని వేల రూపాయల నష్టంతో ఆ వృత్తిని మానేశాడు.

జలజ పదవతరగతి చదువుతున్నది. బీడీలు చేయ డం నేర్చుకున్నది. ఉదయం గంటసేపు సాయంత్రం రెండుగంటలు బీడీలు చేయడం, రాత్రి భోజనం చేశాక

## త్యాగం

కొందరు
బ్రతుకుల్లో
చీకటి నింపుకొని
జీవితాన్ని
కర్తవ్యంగా వెలిగిస్తారు

## మాయగాడు

కాసుల కోసం
మోసాలు
కాంతల కోసం
మోహాలు
క్షణానికో వేషం
మెలేసేది మీసం

## తెలుగు పౌరుషం

అక్షరాల్ని
గొంతులో పోసి
గిలకొడితే
ఆయుధంలా పాట పొంగింది
భాషరాకున్నా, విన్న
తెల్లోడి మేనుకి
చెమట పట్టింది
తెలుగు పౌరుషం అది
ఉప్పొంగుతూ జైలు గోడలు
గరిమెళ్ళకి ఆహ్వానం పలికాయి

## ఆధిపత్యం

కష్టమొకడిది
ఫలితాన్ని
అనుభవించేదొకడు
గుత్తాధిపత్యం
పెట్టుబడిదే కదా!

## పచ్చదనం

పండుటాకు
రాలుతుంది
కొత్త ఆకు
చిగర్చటం కోసం
తలనెరిసిన వాళ్ళు
కుర్చీ దిగితేనే కదా
యువత ఎక్కేది
పాలనలో
పచ్చదనం పరిమళించొద్దా!?

యస్.ఆర్.పృథ్వి

పదకొండుగంటల వరకు చదువుకుంటున్నది.

బాలరత్నం ఆటోనడపడం నేర్చుకున్నాడు. కొన్ని నెలలు అద్దె ఆటో నడిపి అలా అయితే ప్రయోజనం లేదని స్వంతగా ఆటో కొనుక్కున్నాడు. ఆ ఊరి నుండి ప్రతి రోజు ఎందరో వేములవాడకు, కరీంనగర్‌కు వెళ్ళి వస్తుంటారు. వ్యాపారస్తులు, కూలీలు, కులవృత్తుల వాళ్ళు, విద్యార్థులు, కొందరు ఉద్యోగస్థులు ఉదయం వెళ్ళడం, సాయంత్రం రావడం.

బాలరత్నం ఆటో కొన్నప్పుడు ఆ ఊళ్ళో మూడు రిక్షాలుండేవి. ఓ సంవత్సరం తర్వాత మరో ఇద్దరు ఆటోలు కొన్నారు. పాతవాళ్ళకి గిరాకి కొంత తగ్గింది. బాలరత్నం ఆటో సెకండుహ్యాండు కావడంవల్ల ఆ సంవత్సరం మూడుసార్లు రిపేరు చేయించవలసి వచ్చింది. చేతిలో ఉన్న డబ్బంతా ఖర్చయిపోయింది... బియ్యం ధర, పప్పుల ధర, కూరగాయల ధర సామాన్యులు కొనలేని స్థాయికి పెరిగిపోయాయి. ఓ పూట తిన్నట్టు, ఓ పూట తిననట్టు రోజులు గడచిపోతున్నాయి.

అంతకష్టకాలంలో కూడా జలజ పదవతరగతిలో ఫస్టు క్లాసులో పాసయ్యిందని తెలిసి బాలరత్నం సంబర పడిపోయాడు. పరీక్షలు రాసి వచ్చాక రోజుకు వెయ్యి, పన్నెండు వందల బీడీలు చేస్తున్నది, వంట పనిచేస్తున్నది. ఆటో గిరాకి తగ్గిపోవడంతో రాజయ్య ఆటో అమ్మిననాడే బాలరత్నం కూడా తన ఆటో అమ్మేశాడు. కొన్న ధరలో అమ్మిన ధర సగం. ఆ విధంగా బాలరత్నం ఆర్థిక స్థితి పేదరికం వైపు నెట్టివేయబడింది.

❖ ❖ ❖

''మనం కరీంనగర్ వెళ్దాం నాయినా! అక్కడ ఒక రూము కిరాయి తీసుకుందాం. నేను బీడీలు చేస్తూ సంపాదిస్తా. గవర్నమెంటు కాలేజీలో తక్కువ ఖర్చుతోనే చదువుకోవచ్చు. అక్కడైతే నీకు నెలకు 20, 25 రోజులు కూలీ పని దొరుకుతుంది. నాకు వచ్చే స్కాలర్ షిప్‌తోనే నా చదువు పూర్తవుతుంది. నువ్వు కూలీ పని చేసి సంపాదించే డబ్బుతో మన కుటుంబ అవసరాలు తీరుతాయనే నా అభిప్రాయం. ఈ ఊళ్ళో ఉంటే మాత్రం నా చదువుమాట ఎలా ఉన్నా మనకు పొట్ట గడవడమే కష్టమవుతుంది'' అంది జలజ.

''అక్కడ ఏం పని దొరుకుతుందంటావు''

''నా స్నేహితురాలి తండ్రి రిక్షా నడుపుతూ కుటుంబ భారం మోస్తున్నాడు''

''సిటీలల్లో ఆటోలలో వెళ్తారు గాని రిక్షాలలో ఎవరు వెళ్తారే''

''మనుషులకోసం కాదు. సరుకుల రవాణా... ఇండ్లు కట్టుకునే వాళ్ళు, సానిటరీ పరికరాలు విద్యుత్తు పరికరాలు, సలాక, సిమెంటు బస్తాలు తెప్పించుకుంటరట నాయినా! ఇంకా చిన్న మొత్తంలో ఇటుక, ఇసుక, కంకర లాంటివి కూడా తెప్పించుకుంటరట.

రిక్షా గిరాకి రాకుంటే కూలీ పని, కూలి పని దొరక కుంటే రిక్షా అడ్డ దగ్గర పెట్టుకొని కూర్చుంటూ ఏదో గిరాకి దొరకకపోదు. సిటీలలో చిన్న చిన్న పనులు, రోజుకూలీ పనులు చేయించుకునెటోళ్ళు ఉంటారట నాయినా! కొందరు ఆడవాళ్ళు పనిమనుషులుగా బోళ్ళు తోమడం, బట్టలు ఉతకడం లాంటి పనులు చేస్తారట. కొందరు కొందరు ఆడవాళ్ళు కలిసికట్టుగా ఫంక్షన్లకు వంట పనులు చేసి కూడా డబ్బు సంపాదిస్తారట నాయినా! కష్టపడి పనిచేసే స్వభావం గల నువ్వు అధైర్య పడడమెందుకు నాయినా!

నేను చూడు ఒకవైపు బీడీలు చేస్తూనే రాత్రి వరకు దీక్షగా చదివి ఫస్టుక్లాసు సాధించి, కన్నతండ్రిగా నువ్వు సంతోషపడే పని చేయలేదా. నువ్వు ధైర్యంగా ఉండు నాయనా నువ్వు చదువుకోనివాడివి. అమాయకుడివి. నేను ఉన్నాను కదా నాయినా. ఏయే పనులు చేస్తే ప్రయోజనమో, ఏయే పనులు ఎక్కడెక్కడ దొరుకుతున్నాయో నేను కనుక్కుంటాను''

కూతురు మాట విన్నాక బాలరత్నంకు ఆత్మవిశ్వాసం, ధైర్యం పెరిగాయి. అలా అని బాలరత్నం పిరికివాడేం కాదు. చదువుకోకపోయినా, లోకజ్ఞానం ఎక్కువగా లేకపోయినా, ఆలోచన, మంచితనం ఉన్నవాడు, వినయ సంపన్నుడు, నిదానస్తుడు.

బాలరత్నం కరీంనగర్‌లో ఒక రేకుల షెడ్డును కిరాయికి తీసుకున్నాడు. అయిదు వందల అద్దె. అతడు ట్రాక్టర్ కిరాయి మాట్లాడి వస్తువులు, బోళ్ళు, బట్టలు మొదలగునవి పెట్టకొని కూతురుతో సహా కరీంనగర్ చేరుకున్నాడు.

జలజ ఇరుగు పొరుగు వారితో పరిచయాలు పెంచుకొంది. ఎందురింటిలో ఒక పోర్షన్‌లో కిరాయికి ఉంటున్న కుటుంబీకులందరూ బీడీలు చేస్తూ బ్రతుకు వెళ్ళదీస్తున్నారని తెలుసుకుంది. వాళ్ళ సహాయంతో బీడీ కంపెనీకి వెళ్ళింది. అదొక చిన్న బీడీ కంపెనీ. యజమానే చాలా పనులు చేస్తుంటాడు. తయారీదారులకు తుని కాకు, పొగాకు, దారం వగైరాలన్నీ అతడే ఇస్తుంటాడు. వచ్చిన బీడీలను తీసుకొని లెక్కలు రాస్తుంటాడు. ఆయన గంగాధర్. అతడు కూడా పొట్టకూటి కోసం వలసవచ్చిన

## రైతు బిడ్డను నేను!

కలం పట్టలేని పేదరికంలో పుట్టినప్పటికి
అప్పు చేసో, సప్పు చేసో
అక్షరాలు దిద్దపెట్టించిన మా నాన్న
నాకు కలంతోపాటు
వారసత్వంగా వచ్చిన
కాడిని మేడిని కూడా ఇచ్చాడు.
ప్రభుత్వాల పరిహాసంలో
కలము కడుపు నింపకపోయినా
మానాన్న అపురూపంగా ఇచ్చిన హలం మాత్రం
కడుపు నింపకపోదు!
అంతా పట్టణాల్లోకి జొరబడి
సుఖమయ జీవితానికి అలవాటైన వారే!
మరి పంటల్ని ఎవరు పండించాలి?
మట్టిలో మమకారం ఉంటుంది.
నాన్నా నాకు ఈ యాంత్రిక జీవితం వద్దు!
నేనూ వస్తాను వుండు...
పల్లెతల్లి గుండెచప్పుడు వినడానికి!
తన కన్నీళ్ళను ప్రేమతో తుడువడానికి!!
తర తరాల నుండి
నేలను నమ్ముకున్న చరిత్ర మనది!
నేను మాత్రం ఎలా అమ్ముకోను నాన్న?
మట్టిలో పుట్టిన నేను
ఆ మట్టిలోనే బ్రతికి మట్టిలోనే కలిసిపోతాను.
ఒక్క క్షణం నాన్న...
నా ఈ సూటును, బూటును ఇక్కడ పడేసి వస్తాను
శ్రమ శక్తిని ధారపోసి
మట్టిలో మాణిక్యాలు పండించడానికి!
ఇప్పుడు నేను రైతన్న బిడ్డనే కాదు
రైతు బిడ్డను కూడా!!

భారతీయుడు

వాడే. మిత్రుని సహాయంతో కంపెనీ ప్రారంభించి, చక్కగా నడుపుకుంటూ వస్తున్నాడు.

బాలరత్నం చుట్టుపక్కల ఇళ్ళల్లో ఉన్న రాజయ్య, వాసుదేవ్, నారాయణ, కిష్టయ్య మొదలగు వాళ్ళతో పరిచయం పెంచుకున్నాడు. ప్రతినెల 18, 20 రోజులు పని దొరుకుతున్నది. సాయంత్రం వస్తున్నాడు. పని దొరకని నాడు ఇంటికి వచ్చి కూతురును చదువుకొమ్మని చెప్పి అతడే బోళ్ళు తోమడం, బట్టలు ఉతకడం, షాపుకు వెళ్ళి సరుకులు కొనితేవడం, వంట చేయడం లాంటి పనులు చేస్తున్నాడు. రెండు సంవత్సరాలు గడచిపోయాయి. జలజ ఇంటర్‌లో ఫస్టుక్లాసులో పాసయింది.

జలజ రెట్టించిన ఉత్సాహంతో బి.ఎస్‌సిలో చేరింది రాత్రనక పగలనక కష్టపడుతూ పనిచేస్తూ, బీడీలు చేస్తూ, చదువుకుంటూ తోటి విద్యార్థులను మించి మార్కులు సాధిస్తూ ఫైనలియర్‌లో 78% మార్కులతో పాసయింది. మరుసటి సంవత్సరం బి.ఇడి పూర్తి చేసింది. చుట్టుపక్కల వాళ్ళు జలజను పొగుడుతూ ఉంటే బాలరత్నం చాలా సంబరపడ్డాడు.

❖ ❖ ❖

గవర్నమెంటు ఉద్యోగం దొరకేలోగా ఏదైనా ప్రైవేటు స్కూల్లో ఉద్యోగం చేయాలని నిశ్చయించుకొంది. ఉద్యోగం కోసం ప్రయత్నం చేస్తూనే ప్రైవేటుగా ఎం.ఏకి సిద్ధం కాసాగింది జలజ.

పరీక్షలు మరో ఇరవై రోజుల్లో ప్రారంభం కానుండగా ట్రాక్టర్ ఇటుక పై అంతస్తుకు మోస్తున్న బాలరత్నం, సాయంత్రం పని పూర్తయ్యే సమయాన అలసిపోవడం వల్లనో, బలహీనం వల్లనో ఇటుకలు తట్టలో పెడుతుండగా స్పృహతప్పి నేలమీద పడిపోయాడు. ఇసుక మోస్తున్న కూలీ అతను అది గమనించి నీళ్ళ సీసా తెచ్చి అతని ముఖంమీద చల్లాడు. రెండుమూడునిమిషాల తర్వాత అతడు మెల్లగా లేచి కూర్చున్నాడు. ఇసుక కూలీతను ఈ విషయం ఇంటి యజమాని దామోదర్‌కు తెలియజేశాడు. ఫస్టుఫ్లోర్‌లో పనిని గమనిస్తున్న అతడు కిందికి దిగివచ్చి నీరసంగా ఉన్న బాలరత్నంను గమనించి, రెండు కొబ్బరి బోండాలు తెప్పించి అతనితో తాగించాడు.

బాలరత్నం మిగతా ఇటుకలు మోయడానికి సిద్ధమయ్యాడు. అది గమనించిన దామోదర్ ''నువ్వు నీరసంగా ఉన్నావు మిగతా ఇటుకలు మోయకపోయినా ఫర్వాలేదు నీ కూలీ ఇచ్చేస్తాను. ఇంటికి వెళ్ళి విశ్రాంతి తీసుకో'' అని చెప్పి, అతనికి ఒప్పుకొన్న రెండు వంద

లతోపాటు, మరో వంద చేర్చి మూడు వందల రూపాయలు అతని చేతిలో పెట్టాడు.

"వంద రూపాయలు ఎక్కువగా ఇచ్చారండి" అని వందనోటు వాపస్ ఇవ్వబోయాడు.

"నీ పేరు బాలరత్నం అన్నావు కదా!... నీ మంచితనం నాకు నచ్చింది. నేను నీలాగే పది సంవత్సరాల క్రితం వరకు చాలా పేదవాణ్ణి. కష్టాల్ని అనుభవించినవాణ్ణి. మంచితనమే దేవుడైతే మంచి మనిషిలోనే దేవుడున్నాడని భావిస్తాను నేను. తీర్థయాత్రలు చేసి గుళ్ళల్లో ఉన్న హుండీలలో వందలు, వేలు వేయడం కంటే కష్టాలలో ఉన్న పేదలకు చేయగలిగిన సహాయం చేయడం మంచిదని నా జీవితం నాకు నేర్పిన పాఠం. నీకు ఓ వంద రూపా యలు అదనంగా ఇవ్వగానే నీ పేదరికం పోతుందని నా అభిప్రాయం కాదు. కాని ఇది నాకో ఆత్మ తృప్తి. నువ్వు కాదనకుండా తీసుకో" అని చెప్పి బాలరత్నం వివరాలన్నీ అడిగి తెలుసుకున్నాడు.

"నా బండిమీద నిన్ను మీ ఇంటికి చేర్చుతాను" అని హీరోహోండా తెచ్చి బాలరత్నంను కూర్చుండబెట్టుకొని వాళ్ళ ఇంటికి వచ్చాడు. జలజ అప్పుడు 'విజయ విలాసం' ప్రబంధము చదువుతూ కూర్చుంది. దామోదర్ అక్కడకు రాగానే, ఎవరు అన్నట్టు తండ్రి ముఖంలోకి చూసింది.

"ఈ రోజు ఈ బాబుగారి ఇంటివద్దనే పనిచేయడానికి పోయిన. బాబు గారు మంచోరు నాకు నీరసంగా ఉందని బండిమీద తీసుకొచ్చిండ్రు".

జలజ అతనికి వినయంగా నమస్కరించి కుర్చీ ముందుకు తెచ్చి వేసి కూర్చోమంది.

దామోదర్ కూర్చున్నాక జలజ చదువు వివరాలు అడిగి తెలుసుకున్నాడు. పొయ్యేముందు చెప్పాడు. "పరీక్షలు పూర్తికాగానే నువ్వు మీ నాయనతోపాటు మా ఇంటికిరా. నీకు మా ఫ్రెండు జలంధర్ స్కూల్లో ఉద్యోగం ఇప్పిస్తా. నువ్వు ఏమీ అనుకోకపోతే మరొకమాట. మా అమ్మాయి టెంతుక్లాసు చదువుతున్నది. అన్ని సబ్జెక్టులలో మార్కులు బాగానేసంపాదిస్తున్నది. మ్యాథ్స్‌లో మాత్రం అత్తెసరు మార్కులె. నువ్వు మా అమ్మాయికి మ్యాథ్స్ ట్యూషన్ చెప్పగలవా! నువ్వు అడిగినంత ఫీజు ఇస్తానమ్మా" అన్నాడు.

తనకు బ్రతుకు దారి చూపడానికి దేవుడు ఇతని రూపంలో వచ్చాడేమో అనుకుంది జలజ వినయంగా అంజలి ఘటించి "అలాగే" అంది.

❖ ❖ ❖

రెండు నెలల నుండి జలజ దామోదర్ కూతురు రశ్మికి ట్యూషన్ చెప్తూనే ఉంది. ఈమధ్యనే ఆమెకు జలంధర్ స్కూల్లో ఉద్యోగం ఇప్పించాడు దామోదర్.

ఎం.ఏ రిజల్టు వచ్చింది. జలజ ఫస్టు క్లాసు సాధించింది.

టెంతు క్లాసులో రశ్మికి 63% మార్కులు ఆమె కూడా ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణురాలయినది.

దామోదర్ జలజను ఆమె తండ్రిని తమ ఇంటికి ఆహ్వానించి విందు ఏర్పాటు చేశాడు.సాయంత్రం వాళ్ళు వెళ్ళిపోతుండగా భార్య దమయంతి చేత ఇద్దరికీ కొత్త బట్టలు పెట్టించాడు.

❖ ❖ ❖

డి.ఎస్.సిలో జలజకు కరీంనగర్ రాంనగర్ స్కూల్లో ఉద్యోగం వచ్చింది.

## పునః పునః

**తె**రిచిన పుస్తకంలా
వచ్చేదొకటి
పోయేదొకటి రోడ్డు
ఇందాక
ఓ పెళ్ళి ఊరేగింపును
పల్లకీయ్యై మోసింది
ఇప్పుడిప్పుడే
ఓ శవం ఊరేగింపుకు
భుజాన్నిచ్చింది
కాళ్ళచక్రాల్నో
బండి చక్రాల్నో
వేటినైనా సరే
తన వీపుమీద మోసే
నిరంతర శ్రామికుడు రోడ్డు
రోడ్డుకు కూడా
మళ్ళీ చావు
మళ్ళీ పుట్టుక

మాధవీ సనారా

రోడ్డు వైపు షటర్ రూము, వెనుక వైపు రెండు గదులు గల పోర్షన్ అద్దెకు తీసుకొంది జలజ. తండ్రి కోసం షటర్ రూములో కిరాణం మరియు జనరల్ స్టోర్ ఏర్పాటు చేసింది. దామోదర్ దంపతులను ఆహ్వానించి ప్రారంభోత్సవం చేయించింది..

దమయంతి దంపతులు ఆ నెలకు కావలసిన సామానంతా అదే షాపు నుండి నగదు చెల్లించి తీసుకువెళ్ళారు.

షాపు పెట్టించి తనకుపనిభారం తగ్గించినందుకు కూతురుకు మౌనంగా కృతజ్ఞతలు చెప్పుకున్నాడు బాలరత్నం.

జలజ స్కూల్లో పాఠాలు చెప్తూ సందర్భానుసారంగా బోర్డుపై బొమ్మలు వేయసాగింది. ఆ బొమ్మలు విద్యార్థులను బాగా ఆకర్షిస్తున్నాయి. విద్యార్థులలో విద్యాసక్తి పెరగసాగింది. ఆమె గ్రంథాలయానికి వెళ్ళి వివిధ పత్రికలు తిరగవేయసాగింది. కథలు, కవితలు చదువుతూ ఉండేది. కార్టూన్లు ఆమెను ఆకర్షించాయి. ఆమె కూడా కార్టూన్లు వేయడం నేర్చుకొంది. తోటి ఉపాధ్యాయులు ప్రోత్సహించడంతో, కార్టూన్లు గీసి వివిధ పత్రికలకు పంపసాగింది. అన్ని పత్రికలు ఆమె కార్టూన్లను ప్రచురించి ప్రోత్సహించసాగాయి.

పత్రికలలో వస్తున్న జలజ కార్టూన్లు చూచి ఆ స్కూల్లోనే పనిచేస్తున్న ఇంగ్లీషు టీచర్ సత్యానంద్ ఆమె పట్ల ఆకర్షితుడయ్యాడు. ఆమె ఇష్టపడితే ఆమెను పెళ్ళాడుతానని మిత్రుని ద్వారా ఆమెకు తెలియజేశాడు.

''నాకు ప్రేమ వగైరామాటలు నచ్చవు. అతనికి నిజంగానే నన్ను పెళ్ళాడాలనే ఉద్దేశం ఉంటే అతని తల్లిదండ్రులను మా నాన్న దగ్గరికి పంపించమని చెప్పండి. అతని తల్లిదండ్రులకు నేను, నా తండ్రికి అతడు నచ్చితే ఉభయుల పెద్దలు అంగీకరిస్తే నాకేమీ అభ్యంతరం లేదు''అంది జలజ.

సత్యానంద్ తల్లిదండ్రులకు దామోదర్ భార్య దగ్గరి బంధువు కావడంవల్ల, వాళ్ళు కొడుకుతోపాటు దామోదర్ దంపతులను తోడు తీసుకొని ఆరోజు జలజ ఇంటికి వచ్చారు.

సత్యానంద్ తల్లిదండ్రులకు జలజ రూపురేఖలే కాకుండా, ఆమె ఉద్యోగస్థురాలు కూడా కావడంతో,

## శ్రీశ్రీ యుగం

ఓ మహా కవి 'శ్రీశ్రీ'!
అభ్యుదయ కవనానికి
శ్రీకారం చుట్టావు!
విప్లవ సుకవితకు
నాందీ-గీతం పాడావు
మహాప్రస్థానికి
ప్రస్తావన చేశావు!
ధనాఢ్యుల వినోదానికి
ఉపేయం కారాదని - కవిత
పీడితులకు, దీనజనులకు
'సాపేక్షం' కావాలని - 'సాహిత్యం'
సాహిత్య రణక్షోణిలో
నెత్తురులు కురపించావు!
పవిత్రమయం చేసి నువ్వు
సాహిత్య క్షేత్రంలో
శ్రీలను పండించావు!
మరో ప్రపంచానికి దారి చూపి
అధునాతన కాలానికి
'యుగకర్త'వైనావు!
శ్రీనాథ యుగానికి స్వస్తి చెప్పి
''శ్రీశ్రీ యుగము''ని చాటావు!
మరో ప్రస్థానానికి పథం వేసి
''మరో లోకం'' నిర్మించావు!
ఓ అమర కవీ! శ్రీశ్రీ!
బలహీనుల దీనత్వాలు
దరిద్రుల ఆక్రందనలు
ఇంకానా? ఇకపై సాగవు!
ధనవంతుల దౌర్జన్యాలు
బలవంతుల పన్నాగాలు
ఇంకానా? ఇకపై చెల్లవు!

ఓరుగంటి మురళీధర్

నచ్చినట్లు చెప్పేశారు. జలజ తండ్రి కూడా పిల్లవాడు బాగున్నాడని సంతోషంగా ఒప్పుకున్నాడు.

అప్పుడంది జలజ ''మీకు కొన్ని ముఖ్యమైన విషయాలు చెప్తున్నాను వినండి. ''మా నాన్న ఎలాంటి వరకట్నం ఇవ్వడు. ఇది మొదటి షరతు. రెండవ షరతు నా తండ్రి బ్రతికినంత కాలం నా దగ్గరనే ఉంటాడు. ఇప్పటి నుండే నా సేవలు మా నాన్నగారికి చాలా అవసరం...'' ఇంకా ఆమె ఏదో చెప్పబోయింది.

సత్యానంద్ తల్లి అంది ''మీ తండ్రి నీతోపాటు ఉండడమేమిటి, తండ్రి ఎక్కడైనా కూతురు ఇంట్లో ఉంటాడా? అతడు విడిగా ఉంటేనే మీకు మాకు మంచిది''

''దామోదర్! ఆ పిల్ల అలా మాట్లాడుతుందేమిటి?'' అన్నాడు సత్యానంద్ తండ్రి విశ్వనాథం దామోదర్ వైపు చూస్తూ.

''ఆమె అభిప్రాయం చాలా మంచిదని నా అభిప్రాయం'' అన్నాడు దామోదర్ చిరునవ్వు ముఖంతో.

''ఈ షరతులన్నీ అంగీకరిస్తూ నువ్వు నీ కొడుక్కు ఈ అమ్మాయిని చేసుకోగలవా?'' అని కోపంతో బిగ్గరగానే అన్నాడు విశ్వనాథం.

''జలజ అంగీకరిస్తే, ఆమె తండ్రి ఇష్టపడితే, మా అబ్బాయిని ఒప్పించి మేము ఆ అమ్మాయిని మా ఇంటి కోడలుగా సంతోషంగా స్వాగతిస్తాం'' అన్నాడు దామోదర్. నేను కూడా అంది దమయంతి.

సత్యానంద్ తల్లిదండ్రులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా అక్కడి నుండి వెళ్ళిపోయారు. సత్యానంద్ ఏమాత్రం విచారం లేకుండా తల్లిదండ్రులను అనుసరించాడు.

''చూడమ్మా! జలజా! నువ్వు, మీ నాన్న మా అబ్బాయిని మొన్ననే మొదటిసారి చూశారు. వాడు గత సంవత్సరమే ఎం.బి.ఏ పూర్తి చేశాడు. ఆరు నెలల నుండి హైద్రాబాద్‌లో ఏదో కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. మీ ఇద్దరికీ ఇష్టమైతే, ఫ్రెండు ఇంటికి వెళ్ళిన మా వాడిని ఫోన్ చేసి రప్పిస్తాను. మా వాడికి కూడు నువ్వు తప్పకుండా నచ్చుతావు'' అన్నాడు దామోదర్.

''బాబు గారూ! మీరు ధనవంతులు, మేము పేద వాళ్ళం...'' బాగా రత్నం ఇంకా ఏదో చెప్పబోయాడు.

''బాలరత్నం గారూ! మేము మనస్ఫూర్తిగా అంటున్నాము. మా అబ్బాయికి మీ అమ్మాయినిచ్చి పెళ్ళి చేయాలని కోరుతున్నాము'' దామోదర్ అలా అనగానే బాలరత్నం ''తమ దయ'' అన్నాడు.

## తీయని కల

నేనొక తీయని కల కన్నాను
చీడపీడలు లేని పంట పొలాలు
అప్పుల బాధలు లేని రైతన్నలు
పుస్తకాల బరువులు లేని బడులు
వక్రతలేని సంస్కార పూరిత
సహృదయ పలకరింపులు
దోసపాదులాంటి ఉమ్మడి కుంటుంబాలు
అమ్మానాన్న అన్నావదిన అక్కాచెల్లి
తాత బామ్మ అంతా కలిసి
హాయిగా వెన్నెలలో కూచుని
జ్ఞాపకాలు కలబోసుకుంటున్నట్లు
నేను కన్న కల నన్ను చూసి నవ్వుతోంది
తెల్లారి తెల్లబోయిన చందమామలా

ఎ.సుస్మిత

దామోదర్ ఇంటి బయటకు వచ్చి రవిచంద్రకు ఫోన్‌లోనే విషయమంతా చెప్పాడు. రవిచంద్ర ఇంటికి రాగానే జలజను ప్రసన్నంగా చూశాడు ''మీకు ఇష్టమైతే నాకూ ఇష్టమే'' అన్నాడు.

''మీతో కొన్ని ముఖ్యమైన విషయాలు మాట్లాడాలనుకుంటున్నాను. మీరు నాతోపాటు బంగ్లా పైకి రాగలరా?'' రవిచంద్ర జలజ వెంట బంగ్లా పైకి వెళ్ళాడు. పది నిమిషాల తర్వాత వాళ్ళు కిందికి దిగి వచ్చారు.

రవిచంద్ర బాలరత్నం దగ్గరకు వచ్చి అన్నాడు ''మామయ్య గారూ! మీ అమ్మాయి వ్యక్తిత్వము, అభిప్రాయాలు, ఆశయాలు, నిర్ణయాలు చాలా ఉన్నతమైనవి. కనిపెంచి ఎన్నో కష్టనష్టాలకోర్చి కూలీ పని చేసి మీ అమ్మాయిని గొప్ప సంస్కారవంతురాలుగా తీర్చిదిద్దారు. అలాంటి సంస్కారవంతురాలే నాకు అర్ధాంగి కావాలని ఆశించాను. ఆ కోరిక నెరవేరుతున్నందుకు నేను అదృష్టవంతుణ్ణి.

దామోదర్ దంపతులతోపాటు బాలరత్నం కూడా సంబరపడి ''శుభం'' అన్నాడు. ■